క్లుప్తంగా

కుట్ర రాజకీయాలు మానుకోవాలి

నారాయణపేట: కాంగ్రెస్ పార్టీ చేస్తున్నకుట్ర రాజకీయాలు మానుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు రఘువీర్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు మీడియాలో కల్పిత వార్తలు రాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ నాయకులపై తప్పుడు ప్రచారం చేసి కాంగ్రెస్ సాధించేది ఏమి లేదన్నారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తిలేదని, కావాలని కాంగ్రెస్ నాయకులు మైండ్‌గేమ్ ఆడుతున్నారని మండిపడ్డారు. కనీసం ఆమె స్పందన తీసుకోకుండా వార్త కథనాలు రాయడం సరైంది కాదన్నారు.

నర్సరీ పనుల పరిశీలన



ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్లలోని గురువారం జరుగుతున్న నర్సరీ, పల్లెప్రకృతి వనం పనులను సర్పంచ్ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 10వేల మొక్కలను నర్సరీలో పెంచడం జరిగిందని తెలిపారు. వచ్చే హరితహారం నాటికి సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యదర్శి శివలీల, ఈసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాన్ని అడ్డుకోవడం దురదృష్టకరం

మరికల్: వెంకటాపూర్‌లో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ప్రచారాన్ని అడ్డుకోవడం దురదృష్టకరమని జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ, మండల అధ్యక్షుడు తిరుపతయ్య అన్నారు. మండలంలోని గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వెంకటాపూర్‌ను ప్రత్యేక పంచాయతీ చేసిన ఎమ్మెల్యేపై నిందలు వేయడం కాంగ్రెస్ వారు మానుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మూడోసారి రాజేందర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో రాజవర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నర్సింహులు, హరీశ్, రాజేందర్‌గౌడ్, అంజిల్ రెడ్డి, నర్సిరెడ్డి, అనంత్‌రెడ్డి, మణివర్ధన్‌రెడ్డి, సత్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు అనుమతి

మద్దూరు: మండలంలోని నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మహబూబ్‌నగర్ ఎన్‌టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కళాశాలకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా తనకు కమిషన్ అఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. విద్యాపరంగా వెనుకబడిన ఈ ప్రాంతంలో ఉన్నత విద్యను అందించి యువతకు ఉద్యోగఉపాధి అవకాశాలను కల్పించడానికి తనవంతుగా కృషిచేస్తానని తెలిపారు.

ఆలయాలను సందర్శించిన స్వామీజి

నారాయణపేట రూరల్: ఉత్తరాదిమఠం పీఠాధిపతులు సత్యాత్మతీర్థుల స్వామి పట్టణంలోని శ్రీరాఘవేంద్రస్వామి ఆలయం, చారిత్రక గణనాథుడు, శక్తిపీఠం, కృష్ణమందిర్, అనంతపద్మనాభస్వామి ఆలయాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో పూజలు చేసి భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింహాచారి, అనల్‌దేషాయ్, హరీష్, వెంకటేష్, భీంసేన్‌రావు, ప్రహ్లాదచారి, శ్రీధర్‌రావు, ధరణీధర్, నీరజ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ధన్వాడ: ఆటో, బొలెరో ఢీకొట్టిన సంఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. అప్పసలోనిపల్లికి చెందిన 8 మంది మరికల్‌లో చావుకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ధన్వాడ బీసీకాలనీ వద్ద మంది పల్లితండా నుంచి కోటకొండకు వెళ్తున్న బొలెరో వాహనం ఆటోను ఓవర్‌టెక్ చేసే సమయంలో ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న జంగం లక్ష్మమ్మ, బజారమ్మకు గాయలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి అంబులెన్స్‌లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆటో డ్రైవర్‌తోపాటు బొలెరోవాహనం డ్రైవర్ ఇద్దరు మద్యం సేవించి ఉండటంతో పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించి బాధితల ఫిర్యాదు మేరకు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

గేదె దూడ మృతి

మరికల్: మండలంలోని మాధవరంలో బుధవారం రాత్రి వ్యవసాయ పొలం వద్ద హైనా (మెకం) దాడి చేయడంతో ఓ గేదె దూడ మృతి చెందింది. గ్రామానికి చెందిన చెన్నారాయుడు తన పశువులను వ్యవసాయ పొలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చాడు. గురువారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా గేదె మృతి చెందడం చూసి అటవీ శాఖ అధికారులకు, పశువైద్యాధికారికి సమాచారం ఇచ్చాడు. జాడలను గుర్తించిన అధికారులు హైనా దాడి చేసినట్లు ధ్రువీకరించారు. పశువులపై దాడి చేస్తున్న హైనాను పట్టుకోవాలని గ్రామ రైతులు కోరారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

- ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించడమే లక్ష్యం
- ఎస్పీ యోగేష్ గౌతమ్



జిల్లా కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్

నారాయణపేట: అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా శాంతియుతంగా జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో ప్రధానంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వర్తిస్తారన్నారు. డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్‌పోస్టులలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాల కమాండెంట్ ఉపేందర్, జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ సత్యనారాయణ, సిఐ రవిబాబు, ఎస్‌ఐలు విజయ్‌కుమార్, వసంత, బద్రినాథ్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దు..

మాగనూర్: ప్రజలు పలు సమస్యలపై ఇచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా త్వరగా పరిష్కరించేలా చూడాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం ఆయన మాగనూర్ పోలీస్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కే. సత్యనారాయణ, ఎస్సై మల్లేష్ తదితరులు ఉన్నారు.

ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

కృష్ణా: ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక నుండి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, అక్రమంగా మద్యం,డబ్బులతో పాటు ఇతర మాదక ద్రవ్యాలు సరఫరా కాకుండా చూడాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు సరిహద్దులో గల చేగుంట,వాసునగర్ చెక్‌పోస్టులను ఆయన పరిశీలించారు.

ప్రతిఒక్కరూ సహకరించాలి



మాట్లాడుతున్న మయాంక్ మిత్తల్

మక్తల్: ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను రాజకీయ పార్టీల నాయకులు తూ.చ. తప్పకుండా పాటించి సహకరించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు ప్రచార అనుమతులు తీసుకోవాలన్నారు. రూ.50 వేలు తీసుకెళ్తుంటే సరైన ఆధారాలు చూయించాలని, ఎన్నికల ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాని కోరారు. ఎన్నికల విధులు, నిర్వహణ, పోలింగ్‌స్టేషన్ల వద్ద ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల సమయంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు ఉంటాయన్నారు. అందరి సహకారంతో పని చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణరాజు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఉన్నతి’ని సమర్థంగా అమలు చేయండి



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఈఓ అబ్దుల్ ఘనీ

కోస్గి: చదువులో విద్యార్థుల సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా ‘ఉన్నతి’ బోధనాభ్యాస విధానాన్ని ఉపాధ్యాయులు విధిగా అమలు చేయాలని డీఈఓ అబ్దుల్ ఘని సూచించారు. గురువారం కోస్గి, గుండుమాల్ మండలాల పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, సీపీఎస్ గుండుమాల్ పాఠశాలలను, యూపీఎస్ బలభద్రాయపల్లి, జెడ్పీహెచ్ఎస్(బాలుర) కోస్గి పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రతి పాఠశాలలోని విద్యార్థుల వివరాలను యూడైస్ ప్లస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎస్ఈఏఎస్ పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో ఎస్ఏ-1 పరీక్షలకు సంబందించిన జవాబు పత్రాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో చదువు సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా బోధన కొనసాగించాలని, తరగతి గదుల్లో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి చదువు సామర్థ్యలను స్వయంగా పరిశీలించారు. ఆయనతో పాటు సెక్టోరియల్ అధికారి విద్యాసాగర్, డీఆర్పీ వీరు మల్లేష్‌తోపాటు సీఆర్పీ దస్తయ్య ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉన్నారు.

సమయపాలన పాటించని వారిపై ఆగ్రహం..

మద్దూరు: సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై డీఈఓ అబ్దుల్ ఘనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరా సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో గురువారం మద్దూరులోని ప్రాథమిక, బాలికల ప్రాథమికొన్నత, బీసీ కాలనీలో ప్రాథమికొన్నత, పల్లెగడ్డతండా, దోరేపల్లి, జాదరావ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలతో పాటు దోరేపల్లి ఉన్నత పాఠశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. కొంత మంది ఉపాధ్యాయులు పాఠశాలకు ఆలస్యంగా హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం



దామరగిద్దలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



నారాయణపేటలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

దామరగిద్ద: 24 గంటల విద్యుత్ కావాలంటే కారు గుర్తుకు ఓటువేయాలని ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని మద్దెల్‌బీడ్, కందెన్‌పల్లి, లింగారెడ్డిపల్లి, ఉడ్మల్‌గిద్ద, గడిమున్కన్‌పల్లి, లోకూర్తి, నర్సాపూర్ గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దేశం గర్వించదగ్గ అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఆశన్న, ఎంపీపీ నర్సప్ప, ఈదప్ప, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, అశోక్, వెంకట్‌రెడ్డి, భీంరెడ్డి, తిప్పన్న, పాల్గొన్నారు.

నారాయణపేట: ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి కారు గుర్తుకు ఓటువేసి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతిమణి స్వాతిరెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపాలిటీలో 21వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజలంతా మూకుమ్మడిగా కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించి ఎస్ఆర్‌రెడ్డిని అసెంబ్లీకి పంపాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ జ్యోతి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బసంత్, జగదీష్, రామస్వామి, రాములు పాల్గొన్నారు.

మాగనూర్: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామని యువనాయకులు చిట్టెం చాణుక్యరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బైరంపల్లిలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. సర్పంచ్ మంజుల, జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న నామాజీ



నారాయణపేట రూరల్: త్రిపుర గవర్నర్‌గా నియమితులైన బీజేపీ నాయకులు ఇంద్రసేనారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి గురువారం నాయకులు నాగరావునామాజీ హాజరయ్యారు. వారికి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పద్మజారెడ్డి, తదితర నాయకులు ఉన్నారు.

ఆడపిల్లల ప్రాధాన్యతపై అవగాహన

నారాయణపేట రూరల్: ఆడపిల్లల ప్రాముఖ్యతపై మహిళా శిశుసంక్షేమ శాఖ-మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని నల్లకుంటతండాలో అవగాహన నిర్వహించారు. ఆడపిల్ల భారంగా భావించొద్దని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అ మ్మాయిల ఎదుగదలకు వివిధ పథకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నాయని వివరించారు. వంటింటికి పరిమితం కాకుండా విమానాలు నడిపించే స్థాయికి ఎదిగారని, ప్రతీచోట రిజర్వేషన్లు అమలు ఉన్నాయని చెప్పారు.



నల్లగుట్టతండాలో మాట్లాడుతున్న సభ్యులు

కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ నర్సింహ, కౌన్సిలర్ స్వప్న, మహిళా సంఘం సభ్యులు అనసూయ, పద్మమ్మ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక..

కోస్గి: మండల పరిధిలోని చంద్రవంచ, ముశ్రీఫా, ముక్తిపాడ్ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ముశ్రీఫా మాజీ ఎంపీటీసీ బాలకృష్ణరెడ్డి, మాజీ సర్పంచ్ మల్‌రెడ్డితో పాటు కార్యకర్తలు, చంద్రవంచ యాదిరెడ్డితోపాటు ఆయా గ్రామాలకు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరగా తిరుపతిరెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు వార్ల విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, అన్న కిష్టప్ప, నర్సింహులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న తిరుపతిరెడ్డి

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని భూనీడ్‌లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నూతన పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు.. యువకులు వివిధ పార్టీల కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటప్ప, సంజీవ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం

మద్దూరు: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఆర్‌ఆర్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో మాదిగల రాజకీయ చైతన్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్‌లో బిల్లు పెడితే సహకరిస్తామని ఎన్నికల ముందు చెప్పిన పార్టీలు అధికారం వచ్చాక విస్మరించాయన్నారు. బీజేపీ కేంద్రంలో పూర్తి మెజార్టీ వస్తే వంద రోజుల్లో పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి, నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. బీజేపీ మేనిఫెస్టోలో వర్గీకరణ అంశాన్ని చేర్చి వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హామీలిచ్చి మోసం చేసిన పార్టీలకు ఇప్పుడు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య సలహదారుడు సింగిరెడ్డి పరమేశ్వర్, పార్లమెంట్ ఇంచార్జీ రాజగాని ఆశోక్, నాయకులు కృష్ణ, చిన్నయ్య, హన్మప్ప, మానిక్ష, ప్రశాంత్, చందు, వెంకటయ్య, నర్సింహా, లాలప్ప, కన్నప్ప, కాశాప్ప తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ నాయకులు

రైతుబంధుపై కాంగ్రెస్ వైఖరి సరికాదు



కృష్ణా మండలంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నర్వ: రైతులకు అందించే సంక్షేమ పథకాలను నిలిపివేయాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రైతుబంధు, దళితబంధు ఇతర సంక్షేమ పథకాలను ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని ప్రజలు సహించరన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు దండు అయ్యప్ప, హన్మంత్‌రెడ్డి, డా.శంకర్, రాజారెడ్డి, గడ్డం నర్సింహులు, ఫజల్, మల్లేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

మాగనూర్: రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయడాన్ని నిరసిస్తూ గురువారం మండల పరిధిలోని బైరంపల్లిలో రైతులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. రైతులకు ద్రోహం చేసే కాంగ్రెస్ పార్టీకి రైతులతోపాటు ప్రజలెవరూ వారికి ఓట్లు వేయరని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, జెడ్పీటీసీ వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, ఈశ్వర్‌యాదవ్, రాఘవేంద్ర, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని టైరోడ్డులో గురువారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి రైతులు తగిన బుద్ధి చెప్పా లని కోరారు. కార్యక్రమంలో వెంకటేష్, మహదేవ్, రవి, శంకరప్ప, ఆంజనేయులు, అంబ్రేష్ పాల్గొన్నారు.

ఇంటింటా మట్టి సేకరణ

నారాయణపేట రూరల్ : దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి సేకరించిన మట్టితో ఢిల్లీలో స్మారక స్థూపం నిర్మించడం పవిత్రమైన కార్యమని ఎంపీడీఓ వెంకటయ్య అన్నారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల నుంచి సేకరించిన మట్టిని గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఒక చోటకి చేర్చారు. ఈ నెల 27న గవర్నర్ సమక్షంలో ఢిల్లీకి పంపుతున్నట్లు జిల్లా యువజన అధికారి కోటనాయక్ తెలిపారు. ఆ మట్టితో స్వతంత్ర్య సమరయోధుల స్థూపం నిర్మాణానికి ఉపయోగించడం అభినందనీయమన్నారు. సూపరింటెండెంట్ శోభారాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సేకరించిన మట్టిని ఒకచోటకి చేర్చుతున్న అధికారులు

కుట్రతోనే రైతుబంధుపై ఫిర్యాదు

మక్తల్: రైతులపై కాంగ్రెస్ దుర్మార్గమైన వైఖరిని అవలంభిస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని మాయ మాటలు చెప్పినా రైతులతోపాటు ప్రజలెవరూ వారికి ఓట్లు వేయరని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీ సక్రమంగా అమలు చేయలేని, మీరు తెలంగాణ రైతులు బాగుపడుతుంటే కుట్రలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రీడల సాధికారత చైర్మన్ ఆంజనేయులుగౌడ్, రైతుసమితి జిల్లా కన్వీనర్ చిట్టెం సుచరిత, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, శంశోద్దీన్, ఎండీ సలాం, కావలి శ్రీహరి, మధు, నేతాజీరెడ్డి మల్‌రెడ్డి, చిన్నహన్మంతు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూరు: రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం సింగారం చౌరస్తాలో బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ హయాంలో మక్తల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రతి ఓటర్లకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్, రైతుబంధు జిల్లా అధ్యక్షురాలు చిట్టెం సుచరిత, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గుప్తా, అరవింద్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

మద్దూరు: కష్టపడి పనిచేయండి.. మీ కష్టం వచ్చిన నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కార్యకర్తలకు హామి ఇచ్చారు. గురువారం మండల కేంద్రంలోని షాగార్డెన్‌లో చెన్నారెడ్డిపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు 70మంది ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. మీరందరు ఎకతాటిపై ఉండి బీఆర్ఎస్ గెలుపుకు కృషిచేయాలన్నారు. వచ్చే ఐదేళ్ల కాలంలో మీ వెంటే ఉంటూ రాజకీయంగా మీ ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు. పార్టీలో చేరిన వారిలో భీమప్ప, భాగ్యప్ప, కన్కప్ప, నంచర్ల కన్కప్ప, వెంకటప్ప, మాణిక్యప్ప, రాములు, ఉశప్ప, శ్రీను, నారాయణ, కతలప్ప, జైపాల్ తదితరులున్నారు. అలాగే మండలంలోని నిడ్జింత గ్రామానికి చెందిన లింగగారి భగవంత్‌రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు బాల్‌సింగ్‌నాయక్, వెంకటయ్య, వీరారెడ్డి, శివకుమార్, వీరేష్‌గౌడ్, బాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గోపాల్, ఆశప్ప, రాజు, జనార్ధన్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన చెన్నారెడ్డిపల్లి గ్రామస్తులు